విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శుక్రవారం 09 మే 2025

# లైనింగ్ పనులతో . రైతులను అన్యాయం చేస్తారా..!

## మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

- రైతు ప్రయోజనాలను పక్కనపెట్టి చిత్తూరుకు నీరు తరలిస్తారా...
- లైనింగ్ పనులుతో రైతుల భూములను బీడుగా మారుస్తారా ...!
- కమిషన్ల పై ఉన్న శ్రద్ధ రైతుల ప్రయోజనాలపై లేదా
- రైతు ప్రయోజనాలను తొక్కిపెట్టి చిత్తూరుకు నీళ్లు తరలిస్తారా...!
- కమిషన్ల కోసమే రాజకీయాలు చేస్తారా..
- మా ప్రాంత రైతులు అన్యాయం చేసి చిత్తూరుకు నీళ్లు తరలింపా
- ప్రజా సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకుపోలేని దౌర్భాగ్యస్థితి






అనంత రూరల్. మే 8 (అనంత ప్రభ)

అనంతపురంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు గురువారం రోజున రాప్తాడు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కీలక ప్రెస్మీట్లో నిర్వహించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఇటీవల అవలంబిస్తున్న నిర్ణయాలపై ఘాటుగా స్పందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన కు వస్తున్న సందర్భంగా ఈ జిల్లాలో ప్రజల అభిప్రాయాలు మరియు ఈ జిల్లాకు సంబంధించి ప్రజల సమస్యలపై మాట్లాడడానికి ముందుకు రావడం జరిగింది. అయ్యా... చంద్రబాబు నాయుడు హంద్రీనీవా లైనింగ్ పనుల పర్యవేక్షణ కోసం సమీక్ష కోసం ఉరవకొండ నియోజవర్గానికి వస్తా ఉన్నారు.అయితే ఈ జిల్లాలోని రైతాంగ సమస్యలను మరియు ఈ ప్రాంత రైతుల అభిప్రాయాలను ,రైతుల యొక్క మనోభావాలను తెలుసుకొని వస్తే బాగుంటుంది. రైతుల కోసం శ్రమిస్తున్న రైతు సంఘాల గాని, ఈ ప్రాంత కమ్యూనిస్టు సోదరులు గానీ, ఇతర ప్రజా సంఘాల,రైతు సంఘాల మనోభావాలను, రైతుల యొక్క అభిప్రాయాలను తెలుసుకుని వస్తే బాగుంటుందని వారి అభిప్రాయాలను గౌరవించే విధంగా నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని ఈ జిల్లా కు మీరు నష్టం కలిగించే విధంగా రైతాంగాన్ని వ్యతిరేకించే విధంగా సాగునీటి రంగంలో భవిష్యత్తును అగమ్యగోచరం చేసే విధంగా చర్యలు తీసుకొని వస్తా ఉన్నారు.ఉమ్మడి జిల్లాలోనే 14 మంది శ్యాసన సభ్యులు ముగ్గురు మంత్రులు హంద్రీనీవా మీరు తీసుకువచ్చురో లేదో తెలియదు కానీ జీడిపల్లి రిజర్వాయర్ స్టేజ్ 2 మొదలుకొని హిందూపురం పార్లమెంట్ పరిధిలో హంద్రీనీవా కాలువ కాంక్రీట్ లైనింగ్ పనులు రైతులు వ్యతిరేకిస్తున్నారు.రైతు సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి .అన్ని రాజకీయపార్టీలు లు వతిరేకిస్తున్నాయి.ఇందులో మా శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ మీ నిర్ణయాలను వ్యతిరేకిస్తామని మీ నాయకులతో చెబుతుంది.కాంట్రాక్టర్లతో కమీషన్లు తీసుకోని ఆమె దగ్గరుండి కాంక్రీటు లెయింగ్ పనులు చేయిస్తాఉంది. సంపూర్ణగా ఆమె బందువులు న్నా... సిద్ధరాంపురంలో లైనింగ్ పనులన్నీ పూర్తి చేయించింది. ఆమెకు సంబంధించిన బంధువులతో దగ్గరుండి లైనింగ్ పనులన్నీ చేపిస్తున్నారని అదేవిధంగా జిల్లాలోని అన్ని పరివాహక ప్రాంతాల్లో దగ్గరుండి భూమి పూజలు చేస్తా ఉన్నారు.వేగవంతంగా కాంక్రీట్ లైనింగ్ చేయాలా..! కుప్పంకు నీరు తీసుకోపోవాల అనే మీ ఆలోచనను మీ నిర్ణయలను మేము తప్పుకుండడం లేదు.కానీ మా శావాల మీద నీరు తీసుకువెళ్ళలా, మా రైతంగ ప్రయోజనాలు తుంగలో తొక్కి నీరు తీసుకొని పోవాలని ఆలోచనలను మేము తప్పు పడతా ఉన్నాం..! మీ నిర్ణయాన్ని మార్చుకోండి,ఇది హంద్రీనీవా 40 టీఎంసీలకు కొచ్చి ఇస్తా అన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి అలాగే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాయంలో 40 టీఎంసీల హంద్రీనీవా నువ్వు 80 టీఎంసీలు తీసుకువచ్చారు. రాయలసీమ నాలుగు జిల్లాల్లో ఆయికట్టు గ్రామాలలో 40 టీఎంసీల నీటిని పారించే విధంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి హంద్రీనీవా తీసుకువచ్చి 80% పనులను పూర్తిచేస్తే ఈరోజు కూడా మీరు ప్రభుత్వం వచ్చినా ఫలితంగా కాంట్రాక్టర్ల ద్వారా కమిషన్లు పారించే ప్రయత్నాలు కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారుగానీ ఎక్కడ కూడా హంద్రీనీవా పరివాహక ప్రాంత రైతులు ప్రయోజనాలను కాపాడే ఉద్దేశం కనిపించడం లేదు. నీళ్లు పారే భూములను బీడుగా మార్చే మీ ప్రయత్నాలు 2004 కు పూర్వం మీ ప్రభుత్వాల నిర్వాకం మీ విధానాల వల్ల మేము బయటకు రావడం లేదు. హంద్రీనీవా కాలువ ద్వారా పిల్ల కాలువలు నిర్మాణం పూర్తి చేసి ఆరు లక్షల ఎకరాలకు నీరును ఇచ్చిన తరువాతనే లైనింగ్ పనులు చేసుకోవాలన్న విషయం మీ ప్రభుత్వానికి తెలియదా....! గత మీ ప్రభుత్వం కేవలం 350 క్యూసెక్కుల కోసం నీటి కాలువను వెడల్పు చేసే దానికి మిగిలిన మట్టి పనులు మాత్రమే మీరు ఇప్పుడు చేస్తా ఉన్నారు అంతేకానీ ఈ జిల్లాకు మీరు గొప్ప గా చేసింది ఏమి లేదు. అమరావతికి రెండు లక్షల నుండి మూడు లక్షల కోట్ల ఖర్చు పెట్టడానికి మనసు వచ్చిన మీకు గండికోట నుండి చిత్తూరు వరకు 2000 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే దానికి మనస్సు రావడలేదా మీకు.. రామారావు ను శాసనసభకు పంపిన ఈ జిల్లా లో అద్భుతమైన పదవిలో కూర్చోబెట్టడానికి ఈ జిల్లా రైతు ప్రయోజనాలను కాపాడడానికి రైతులను కాపాడడానికి మీకు మనసు రావడం లేదా.... మరి ఈ జిల్లా లో శాసనసభ్యులుగా మంత్రులుగాని రైతు ప్రయోజనాలను కాపాడడంలో ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నిస్తా ఉన్నా... ప్రభుత్వం ఏర్పడే పది నెలలు అవుతున్నా జిల్లా శాసనసభ్యులుగాని మంత్రులుగాని రైతంగం పట్ల ప్రజల సమస్యల పట్ల మీ దృష్టికి తీసుకురాలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నారని ప్రశ్నిస్తాఉన్నా... కనీసం గొంతు ఎత్తలేని పరిస్థితిలో ఉన్నారా... కాంట్రాక్టర్ల కమిషన్ల కోసం కక్కృతి పడతా ఉన్నారా.....! మరి ఎందుకు రైతాంగం పట్ల, ప్రజల సమస్యల పట్ల అధిష్టానానికి ఎందుకు తీసుకుపోలేని దౌర్భాగ్యస్థితిలో ఉన్నారు. అయితే ఈ జిల్లాలోని రైతాంగ సమస్యలు మీకు పట్టవా... కేవలం అమరావతి మాత్రమే మీరు నిధులు కేటాయిస్తారా. ఇదంతా కూడా జిల్లాలోని రైతంగం ప్రతి ఒక్కరు గమనిస్తూనే ఉన్నారు. ఇలానే మీరు రైతు వ్యతిరేక విధానాలను పాటిస్తే మాత్రం ప్రజలతో పెద్ద ఎత్తున తిరుగుబాటు తప్పదని ప్రశ్నిస్తా ఉన్నాము.

## మా ప్రాంత రైతులను అన్యాయం చేసి చిత్తూరుకు నీరు తరలింపా...

- మిషన్ల కోసమే లైనింగ్ పనులు
- వైయస్సార్ విద్యార్థి విభాగం మంజునాథ్ రెడ్డి
- నియోజవర్గ రైతు సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకుపోలేని దౌర్భాగ్య స్థితి
- మంత్రి కి రైతుల పట్ల నిజమైన ప్రేమ ఉంటే కాంక్రీట్ పనులు ఆపండి
- జిల్లాకి అన్యాయం చేసి నియోజకవర్గానికి ఎలా వస్తారు



కూడేరు, మే 8 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం లో హంద్రీనీవా కాంక్రీట్ లైనింగ్ పనుల పర్యవేక్షణకు ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా వైయస్సార్ విద్యార్థి విభాగం మంజునాథ్ రెడ్డి ఘాటుగా స్పందించారు. హంద్రీనీవా లైనింగ్ పనులను ఆపుతామని ప్రకటించిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు రావాలని

వైస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి ఒక ప్రకటనలో పత్రికా విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా వైయస్సార్ విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ

జిల్లాకి సంబంధించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు మేము లైనింగ్ పనులకు వ్యతిరేకమని చెప్పుకుంటున్న వారు నిజంగా లైనింగ్ పనులను వ్యతిరేకించే వారే అయితే హంద్రీనీవా పై ఆధారపడి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నా రైతుల పట్ల మీకు నిజమైన ప్రేమ ఉంటే 8వ తేదీన ముఖ్యమంత్రి పర్యటనకు ఎవరు వెళ్లకుండా రైతులకి అండగా నిలబడాలని రైతులు జరుగుతున్న అన్యాయంపై హంద్రీనీవా కాలువకు లైనింగ్ కాంక్రీట్ పనులతో ఒక చుక్క నీరు కూడా రైతులకు అందదని చెప్పే దమ్ము ధైర్యం ఉందా అని వైయస్సార్ విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి ఘాటుగా ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక మంత్రికి జిల్లా రైతంగం పై ప్రజల సమస్యలపై ఈ ప్రాంత రైతంగంపై నీకు నిజమైన ప్రేమ ఉంటే లైనింగ్ పనులు ఆపుతామని సీఎం సభలోని చెప్పాలని మంజునాథ్ రెడ్డి వ్యాఖ్యానించారు.

కరువు జిల్లా అనంతపురం రైతుల పోట్టగొట్టి కుప్పం నియోజకవర్గానికి నీళ్లు తరలించడం ఎంతవరకు సబబం అంటూ

లైనింగ్ పనులు చేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి రైతులు తమ భూములను తాకట్టుపెట్టి గతంలో మాదిరి బెంగళూరు హైదరాబాద్ వంటి పెద్ద నగరాలకు వెళ్లి వాచ్మెన్ లాగా స్వీపర్లుగా మారాల్సిన పరిస్థితి దేశానికే అన్నం పెట్టే రైతులకు ఈ దుస్థితి తెచ్చిన ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధమయ్యారని ఇది గమనించి వెంటనే లైనింగ్ పనులు ఆపాలని వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి అన్నారు

## మోడల్ డీఎస్సీ పరీక్ష ను సద్వినియోగం చేసుకోండి- డీఈఓ ఎం.ప్రసాద్ బాబు




అనంతపురం, మే 8 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు స్థానిక నగరంలోని అనంతపురం జిల్లా డీఈవో ఆఫీస్ నందు జిల్లా విద్యాధికారి ఎం. ప్రసాద్ బాబు అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్ , ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకర రమేష్ మీదుగా ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ డీఎస్సీ గోడపత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి ఎం ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వారు డిఎస్సీ అభ్యర్థుల కోసం ఈ నెల 24వ తారీఖున మోడల్ డీఎస్సీని నిర్వహించడం చాలా గర్వకారణమని అభ్యర్థులందరూ ఈ సదాకాశాన్ని వినియోగించుకొని పోటీ పరీక్షలలో విజేతలై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే మెగా డీఎస్సీ రాయడానికి ఇలాంటి మోడల్ పరీక్షలు రాయడం శుభపరిణామం అని అభ్యర్థులందరికీ శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్ మాట్లాడుతూ ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ డీఎస్సీ పేపర్ను మేధావులు గొప్ప ప్రొఫెసర్ల చేత క్వశ్చన్ పేపర్ ను తయారు చేయించి అత్యున్నత ప్రమాణాలు కలిగి ఉన్న ఈ మోడల్ పరీక్ష నందు అభ్యర్థులు పాల్గొని తమ ప్రతిభను నైపుణ్యాన్ని చాటి చెప్పడం వలన భవిష్యత్ జరగబోయే మెగా డీఎస్సీ నందు సులువుగా ఉద్యోగాన్ని పొందవచ్చును అని అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు విద్య శాఖ మంత్రి నారా లోకేష్ గారి నిరుద్యోగ యువతని దృష్టిలో ఉంచుకొని ఈ మెగా డీఎస్సీని ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకుడు సుంకర రమేష్ మాట్లాడుతూ ఈ మోడల్ పరీక్షలో పాల్గొనే అభ్యర్థులు ఈనెల 18వ తారీకు లోపల స్థానిక ఆర్ ఎఫ్ రోడ్ 13/186 డోర్ నెంబర్ నందు గల ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యాలయం నందు గాని ఆన్లైన్ నందు గాని తమ దరఖాస్తులను అందజేయవచ్చునని మరిన్ని వివరాల కొరకు 9059055965 నెంబర్ కు ఫోన్ చేయగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు ఎం .చంద్రశేఖర్ కృష్ణకుమార్ , జె.వెంకటాద్రి రొల్ల భాస్కర్ ,అనిల్ నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు డిష్ ప్రకాష్ , సునీల్ రాయల్ ,మాధవ , అక్కులప్ప ,ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి కె.మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

## రైతులు సహకరిస్తేనే ఎక్కడైనా పారిశ్రామికాభివృద్ధి సాధ్యం




సత్యసాయి జిల్లా, మే 8 (అనంత ప్రభ)

రాప్తాడు కూటమి యమ్.యల్.ఏ.పరిటాలా సునీతమ్మ పత్రిక ముకంగా మాట్లాడుతూ

ఏ ప్రాంతానికైన పరిశ్రమలు రావాలంటే.. రైతుల సహకారం ఉంటేనే సాధ్యమవుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం దాదులూరు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల పార్క్(ఎంఎస్ఎంఈ)కు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, ఏపీఐఐసీ జెడ్ఎం సోనీ, ధర్మవరం ఆర్డీఓ మహేష్ ఇతర ముఖ్య అధికారులు, నాయకులు పాల్గొన్నారు. భూమి పూజ అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఒకప్పుడు ఈ ప్రాంతంలో కియా పరిశ్రమ ఏర్పాటు చేయాల్సి ఉండేదని.. కానీ ఆ రోజు రైతులు పంటలు కోల్పోతామని.. భూములు ఇచ్చేందుకు నిరాకరించారన్నారు. అది పెనుకొండ ప్రాంతానికి వెళ్లి అక్కడ ఎంత అభివృద్ధి జరిగిందో అంతా చూశారన్నారు. ఆరోజు కియా ఇక్కడికి వచ్చి ఉంటే.. పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. కానీ ఇదే ప్రాంతంలో ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. దాదులూరు ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలుగా అనువుగా ఉన్న ప్రాంతమన్నారు. యువతకు ఎక్కడైనా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే ఆ ప్రాంతానికి పరిశ్రమలు రావాలన్నారు. మండలానికి పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం ఎలా ఉంటుందో అలాగే ఒక ఎంఎస్ఎంఈ పార్కు కూడా ఉంటే.. ఈ ప్రాంత రూపు రేఖలు మారిపోతాయన్నారు. ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ అందిపుచ్చుకుని ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్నారని.. ఇప్పుడు ఎంఎస్ఎంఈ పార్కు వస్తున్న నేపథ్యంలో దీనిని ఏదైనా అవసరాలకోసం వినియోగించేలా మార్క్ ఫెడ్ వారితో చర్చిసామన్నారు. రైతులు పూర్తిగా సహకరించి.. పరిశ్రమల కోసం భూములు ఇస్తేనే ముఖ్యమంత్రి కల నెరవేరుతుందన్నారు. ఇక్కడ పరిశ్రమలు వస్తే ప్రతి ఇంట్లో పిల్లలకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. గత ఐదేళ్లలో కనగానపల్లి మండలంలో భూముల విషయంలో బెదిరింపులు, ఆక్రమణలు వంటివి జరిగాయన్నారు. అయితే ఇప్పుడు ఎంఎస్ఎంఈ పార్కు వస్తున్న నేపథ్యంలో ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. పారిశ్రామిక వేత్తలకు పూర్తిగా సహకరించాలని.. ఎవరైనా ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దాదులూరు ప్రాంతం భవిష్యత్ లో ఒక కియా తరహా ఇండస్ట్రియల్ ఏరియాగా మారాలని ఎమ్మెల్యే సునీత ఆకాంక్షించారు...

## శ్రీరామ్ రెడ్డి వాటర్ వర్కర్స్ కు సకాలంలో జీతాలు చెల్లించండి....



కల్యాణదుర్గం, మే 8 (అనంత ప్రభ)

ఎండాకాలంలో కూడా తాము అనునిత్యం కష్టపడుతూ ప్రజల తాగునీటి కష్టాలకు విఘోతం కలగకుండా శ్రమిస్తున్నా మనీ అయితే మాకు సకాలంలో జీతాలు అందించకపోవడం దురదృష్టకరమని అటు అధికార యంత్రాంగం కానీ ప్రజాప్రతినిధులు కానీ తమ కష్టాలను పట్టించుకోవడంలేదని శ్రీరామ్ రెడ్డి వాటర్ మెన్లు వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తూ విన్నూత రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు గురువారం కళ్యాణదుర్గం లో శ్రీరామ రెడ్డి వర్కర్స్ మరియు సిఐటియు యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు హాజరై వారికి సంఘీభావం తెలియజేశారు ఈ సందర్భంలో సిఐటియు ఆధ్వర్యంలో శ్రీరామ్ రెడ్డి వాటర్ వర్కర్స్ కార్మికులు అందరూ ఎన్నో తరీతిలో ప్రధాన రహదారుల గుండా ప్లేట్లు గరిటలు పట్టుకొని శబ్దం చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంలో ప్రధాన రహదారుల గుండా స్థానిక ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళుతూ కార్యాలయం ముందు బైఠాయించి తమ నిరసనను తెలియజేశారు ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు మాట్లాడుతూ ప్రజల తాగునీటి కష్టాల ను దృష్టిలో పెట్టుకొని శ్రీరామ రెడ్డి వాటర్ వర్కర్స్ ఎంతో శ్రమిస్తున్నారని అయితే అంతగా కష్టపడుతున్నప్పటికీ వారికి సకాలంలో అందించకపోవడంతో కార్మికుల కుటుంబాలు ఏ విధంగా జీవనం సాగిస్తారని ఓబులు అధికార యంత్రాంగాన్ని అటు సంబంధిత ప్రజా ప్రతినిధులు గాని స్పందించకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కొంతకాలంగా తమ జీతాల కోసం నిరవధిక సమ్మె నిరసనలు చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు కానీ యాజమాన్యాలు కానీ పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు కానీ యాజమాన్య ప్రజాప్రతినిధులు గాని స్పందించి చర్యలు తీసుకోవాలని శ్రీరామ్ రెడ్డి వాటర్ వర్కర్స్ కు సకాలంలో జీతాలు అందిస్తూ వారికి రావలసిన పిఎఫ్ లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఓబులు డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో శ్రీరామ్ రెడ్డి వాటర్ వర్కర్స్ కార్మికులు సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఏపీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక - అనంతపురం జిల్లా కమిటి



అనంతపురం, మే 8 (అనంత ప్రభ)
కే.వి.రమణ మరియు ఆర్ పి ఎస్.నాయకులు శ్రీరాములు పత్రిక ముంకంగా తెలుపుతూ ముఖ్యమంత్రివర్యులు, శ్రీ నారా చంద్రబాబు నాయుడు పత్రిక ముకంగా ముఖ్యమంత్రిగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా జిల్లాకు విచ్చేయుచున్న మీకు స్వాగతం, అభినందనలు.

సార్, దేశంలోనే అతి తక్కువ వర్షపాతం కలిగి, ఎడారి ఛాయలు ఏర్పడి, అత్యంత వెనుకబడిన జిల్లాగా పేరుగాంచిన అనంతపురం జిల్లాను గురించి మీకు తెలియనిది కాదు. అలాంటి ఈ జిల్లాకు హంద్రీ-నీవా ప్రాణప్రదం. అలాంటి హంద్రీ-నీవా మొదటి దశ పనులు 2012లోనే పూర్తి అయిన విషయం మీకు తెలియనిది కాదు. అయితే పంట కాలువలు నిర్మించక పోవడం వల్ల బాగా వర్షాలు పడిన సంవత్సరం 40 టీఎంసీలు నీరు వచ్చినప్పటికీ 13 సంవత్సరములుగా నేరుగా ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి, అలాంటి పరిస్థితులలో ఈ కాలువ ఉన్నప్పటికినీ జిల్లాకు తగినంత ప్రయోజనకరంగా లేదు.

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, తమరి నాయకత్వం లో మొదటి దశ కింద కాలువ వెడల్పు పనులు,రెండవ దశ కింద లైనింగ్ పనులకు దాదాపు 2500 కోట్లు కేటాయించి పనులు శరవేగంగా చేపట్టడం సంతోషం. అయితే వరద జలాల ఆధారంగా నిర్మించిన ఈ ప్రాజెక్టుకు వరద కాలంలోనే నీరు తెచ్చుకోవాలి. అలాంటప్పుడు కృష్ణా నదికి వరద గ్యారెంటీ40 రోజులు మాత్రమే, అందువల్ల రోజుకు ఒక టీఎంసీ ప్రకారం తెచ్చుకోగలిగితేనే 40 రోజులలో 40 టీఎంసీలు తీసుకురాగలం, లేని పక్షంలో హంద్రీ-నీవా నీళ్ల లేని ప్రాజెక్టుగా మారిపోతుంది. అలాంటప్పుడు ప్రధాన కాలువను 11 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో నిర్మించాలి, అలాంటిది 3850 క్యూసెక్కులతో వెడల్పు చేయడం ఏమాత్రం ఉపయోగకరముగా ఉండదు. తరువాత రెండవ దశ కింద వెడల్పు చేయకనే లైనింగ్ చేయడం అంటే భవిష్యత్తులో ఆ కాలవను డిస్ట్రిబ్యూటరీగా మార్చడమే. కావున మొదటి, రెండవ దశ ప్రధాన కాలువ ను 11 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో నిర్మించాలి. అలాగే ఇందులో భాగమైన మడకశిర బ్రాంచ్ కెనాల్ 1500 క్యూసెక్కుల సామర్థ్యంతో చేపట్టాలి. అలాగే గత వైసిపి ప్రభుత్వం, గాలేరు-నగరిని, హంద్రీ-నీవాకు అనుసంధానం చేయడం అనే కార్యక్రమం ద్వారా చిత్తూరు జిల్లాకు హంద్రీ-నీవా ద్వారా పోవాల్సిన నీటిని ఆదా చేయడం వల్ల అనంతపురం జిల్లాలో ఆయకట్టు పెరగడంతో పాటు భూగర్భ జలాలు పెరగడం, తాగునీటికి కొదవ ఉండదు, అందువల్ల, గాలేరు-నగరి, హంద్రీ-నీవా అనుసంధాన పనులను కూడా వేగవంతం చేయాలి.

వీటన్నిటి కంటే ముఖ్యమైనది కృష్ణా జలాల పునః పంపిణీ జరిగితే రాయలసీమ ప్రాజెక్ట లన్నీ నీళ్లు లేని ప్రాజెక్టులుగా మారిపోతాయి, హంద్రీ-నీవా కూడా మారిపోతుంది. కావున బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు మన వాదనలు బలంగా వినిపించాలి. రాయలసీమ ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారానే రాయలసీమ సస్యశ్యామలమవుతుంది అనే విషయం మీకు తెలియనిది కాదు, అందువల్ల ప్రస్తుతం మీరు పర్యవేక్షణకు వస్తున్న హంద్రీ-నీవా పనులను పూర్తి సామర్థ్యంతో చేపట్టి, కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లాను ఆదుకోవాలి.

అదేవిధంగా ఎడారిగా పేరుగాంచిన అనంతపురం జిల్లాలో బేష-రతుగా రైతుల అప్పులన్నీ రెన్యువల్ చేయాలి,అకాల వర్షాల వల్ల నష్టం జరిగిన పండ్లతోటల రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి, ఉచిత పంటల బీమా సౌకర్యాన్ని కల్పించి ఈ జిల్లాను ఆదుకోవాలని కోరుచున్నాము

## ఆదోని మండలం కపటి గ్రామ సచివాలయం నిధులు కొనసాగించాలి



ఆదోని, మే 8 (అనంత ప్రభ)
ఆదోని మండలం కపటి గ్రామ సచివాలయం నుంచి కపటి గ్రామ ప్రజలకు నిధులు కొనసాగించాలని ఎంపీడీవో గారు స్పందించాలి స-మారుగా ఒక నెల రోజులు క్రిందట డిజిటల్ అసిస్టెంట్ మధు సార్ గారు మృతిచెందగా అప్పుడునుండ్డి డిజిటల్ అసిస్టెంట్ కు ఉలుకు లేదు పలుకు లేదు (మే 08) గురువారం నూతన రేషన్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకోవడానికి సచివాలయాని సంప్రదీయగా లాభం లేనందువలన తహసీల్దార్ శివరా ముడు కోరారు వైఎస్ఆర్సీపీ ట్రేడ్ యూనియన్ ఆదోని మండల అధ్యుడులు శ్రీ గందాల వినోద్ కుమార్ గారు డిమెండ్..

# ఉరవకొండ నియోజకవర్గంపై దృష్టి పెట్టండి



ఉరవకొండ, మే 8 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లాలో ఉరవకొండ నియోజకవర్గం కాస్త వెనుకబడిన ప్రాంతం. ఇక్కడి ప్రజలు సాత్వికులు. ఎంతగా అంటే తమ ఉన్నతి కోసం... తమ ఉపాధి కోసం... తమ భవిష్యత్తు కోసం ఏమి కావాలో అడగ లేనంత మంచి వారు. ప్రకృతి వనరులు అపారంగా ఉన్నా... వాటిని ఎలా ఉపయోగించుకోవాలో ఇక్కడి వారికి తెలియడం లేదు. అధికారులు ఆ దిశగా ప్రజలను చైతన్యపర్చింది లేదు. అందువల్లే పత్రికా మూలకంగా తెలియజేస్తున్నట్లు బిజెపి మండల నాయకులు బి. గోపాల్ అన్నారు.

ఉరవకొండ నియోజకవర్గంలో వజ్రకరూరు, ఉరవకొండ, విడపనకల్లు, కూడేరు, బెలుగుప్ప మండలాలు ఉన్నాయి. ఆయా మండలాల్లో స-మారు మూడు లక్షల మంది జీవనం సాగిస-్తున్నారు.

విడపనకల్లుజి

విడపనకల్లు మండలంలో తుంగభద్ర ఎగువ కాలువ ( హెచ్ ఎల్ సీ ) ద్వారా తుంగభద్రా నది నీరు పారుతుంది. దాదాపు 10 వేల ఎకరాల భూమికి సాగునీరు అందుతోంది. వరి, మిరప, మొక్కజొన్న, పత్తి, సద్దలు, జొన్నలు తదితర పంటలు సాగవుతున్నాయి. ఇక్కడ పండే పంటలకు మార్కెట్ సౌకర్యం సరిగా లేదు. ఇక్కడి పంటల దిగుబడులను కర్నాటకలోని హుబ్లీ, బళ్ళారి, ఆంధ్రలోని గుంటూరు, కర్నూలు, ఆదోని తదితర ప్రాంతాలకు వ్యయప్రయాసలకు గురవుతూ వెళ్లి అమ్ముకోవాల్సి వస్తోంది. ఇక్కడ మార్కెటింగ్ వ్యవస్థను ప్రణాళికాబద్ధంగా నిర్మించాల్సి ఉంది.

వజ్రకరూరు, ఉరవకొండ బెలుగుప్ప

వజ్రకరూరు, ఉరవకొండ, బెలుగుప్ప మండలాల ద్వారా హంద్రీనీవా ప్రధాన కాలువ ముందుకు సాగుతుంది. ఈ కాలువ నిర్మాణం జరిగి దాదాపు 14 సంవత్సరాల సమయం గడచినా ఇంతవరకు ఆయకట్టు స్థిరీకరణ చేయ-లేదు. ఏటా 20 నుంచి 26 టీఎంసీల నీరు హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ ద్వారా పార-తున్నా... ఈ ప్రాంతంలోని ఒక్క ఎకరా భూమికి సాగు నీరు ఇవ్వలేదు. దీంతో ఈ ప్రాంతంలో నివసిస్తున్న పది వేల మంది రైతుల్లో అసంతృప్తి నెలకొని ఉంది. వారి అసంతృప్తి, ఆగ్రహ జ్వాల చల్లార్చడానికి... రైతులను ఆర్థికంగా పరిపుష్టం చేయాల్సి ఉంది. వ్యవసాయ ఉత్పత్తులను పెంచడం కోసం, హంద్రీనీవా ప్రధాన కాలువకు అనుబంధ కాలువలు, పిల్ల కాలువలు తవ్వించాలి... డిస్ట్రిబ్యూటరీలు ఏర్పాటు చేయించాలి... ఆయకట్టు స్థిరీకరణ వెంటనే చేయాలి... ప్రతి రైతుకు సాగు నీరు అందించి వారి కంట కన్నీరు అనే పంట పండకుండా చూడాలి.

కూడేరుజి

కూడేరు మండల పరిధిలో ఉన్న పీఏబిఆర్ డ్యాం ( పెన్నహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ) ద్వారా కూడేరు మండల పరిధిలోని అన్ని గ్రామాల భూములకు సాగునీరు అందించే ప్రయత్నం చేయాలి. కూడేరు మండల రైతులకు ఇది నాలుగు దశాబ్దాల కల. ఈ విషయంలో ఒక్క అడుగు పురోగతి లేదు. ముఖ్యంగా ఉరవకొండ నియోజకవర్గంను పరిశీలిస్తే భౌగోళికంగా ఈ ప్రాంతం వ్యవసాయంతో పాటు హార్టికల్చర్ ( పండ్ల తోటలు సాగుకు ) , వెటర్నరీ ( పశు సంపద వృద్ధికి ) రంగాల వృద్ధికి అనుకూలం. భూమి ఉంది... నీరు ఉంది... అనుకూల వాతావరణం ఉంది... అవసరమైన మానవ వనరులు కూడా పుష్కలమే. కాకపోతే ఆ దిశగా ఆలోచించే వారే కరువయ్యారు. రాష్ట్ర ప్రభుత్వమే ఈ దిశగా చొరవ తీసుకుని దృష్టి కేంద్రీకరించాలి. అవసరమైతే హార్టికల్చర్, వెటర్నరీ కళాశాలలను, శిక్షణా కేంద్రాలను ఇక్కడ స్థాపించి ఆయా రంగాల అభివృద్ధికి దోహద పడాలి. అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో అరవై శాతం మంది ప్రజలు ( స-మారు 40 వేల మంది ) చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. గత కొద్ది సంవత్సరాలుగా చేనేతకు ఆదరణ తగ్గడంతో ఆ రంగం కుదేలవుతోంది. దీంతో చేనేత వృత్తిపై ఆధారపడిన వారు క్రమంగా జీవనోపాధి కోల్పోతూ వస్తున్నారు. వారి జీవనం కోసం చేనేత కార్మికులకు ఆధునిక శిక్షణ ఇచ్చి, మార్కెటింగ్ సౌకర్యం కల్పించి ఆధునిక చేనేత యూనిట్లు... గార్మెంట్ పరిశ్రమలు... ప్యాకింగ్ యూనిట్లు ఏర్పాటు చేయించాలి. ఇందుకోసం ఇప్పటికే కబ్జాలకు గురైన రెవెన్యూ స్థలాలు, పోరంబోకు స్థలాలు, గుట్ట పోరంబోకు స్థలాలు స్వాధీనం చేసుకుని చిన్న చిన్న పరిశ్రమలు స్థాపించడానికి వాడుకోవాలి. అవసరమైతే ఇందుకోసం ప్రత్యేకంగా ఒక నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చేసి కార్యాచరణకు పూనుకోవాలి.

ఇదే సమయంలో విస్తారంగా ఉన్న యువ శక్తిని వినియోగించుకోవడానికి... యువత తప్పు దారిలో వెళ్లకుండా చూడడానికి... వారిని మానసికంగా సదృఢంగా మార్చేందుకు పట్టణంలో బహిరంగ వ్యాయామశాలలు ( జిమ్ లు ), పార్కులను ఏర్పాటు చేయాలి. ఇందుకోసం అవసరమైతే ఉరవకొండ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న దాదాపు రెండు వందలకు పైగా ఉన్న ఓపెన్ సైట్లు ( పబ్లిక్ పర్పస్ స్థలాలు )ను వాడుకోవాలి. అదే సమ-యంలో ఉరవకొండ పట్టణాన్ని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయాలి. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నెన్నో సమస్యలు . వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరించాలి. అందుకు మీ ప్రభుత్వం పాటు పడాలి

## పాక్ ఉగ్ర స్థావరాలపై భారత్ సైనికుల దాడి అభినందనీయం



శింగనమల, మే 8 (అనంత ప్రభ)
పాక్ ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం చేసిన ఈ ఆపరేషన్ సింధూర్ దేశ ప్రజల గుండెల్లో ధైర్యాన్ని నిపిందని రాష్ట్ర తెలుగు య-వత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ అన్నారు. ఎక్కడ పౌరులను లక్ష్యం చేయకుండా ఉగ్రమూకల స్థావరాలపైనే గురిపెట్టడం మన దేశ సైనికులకు ఉన్న విలువలను ప్రపంచానికి చాటి చెప్పారు, పహల్గాం ఉగ్రదాడికి భారత్ సైన్యం దీటుగా బదులిచ్చిందని భారత్ సైన్యం తన సామర్థ్యాన్ని చాటి చెప్పిందని ఉగ్రమూకలను ఏరి వేసే వరకు భారత సైన్యం విశ్రవించకూడదని దేశం మొత్తం మీ వెంట ఉంటుందన్నారు. ఇందుకోసం ప్రధాని నరేంద్ర మోడీ ఏలాంటి నిర్ణయం తీసుకున్న ఎన్డీఏ కూటమి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు దేశ ప్రజలందరి మద్దతు ఉంటుందని తెలియజేసారు, పాక్ లోని ఉగ్రవాద స్థావరాలపై మన భారత రక్షణ దళాలు మట్టు పెట్టడం అభినందనీయమని పహల్గాం తరహా ఘటన మరోసారి పునరావృతం కాకుండా పాకిస్తాన్ కు భారత్ గట్టి గుణపాఠం చెప్పిందన్నారు







# ఆరుబయట నిద్రపోతే ఎన్ని ప్రయోజనాలో తెలుసా? డోన్ట్ మిస్!



ఆరు బయట నిద్రపోవడం చాలామందికి ఇష్టం. ఎంత మంచి జ్ఞాపకమో అంటూ ఫ్లాష్ బ్యాక్ కి వెళ్లిపోతారు కూడా. అప్పట్లో వే-ము అని కథలుగా చెప్పే నడివయస్కులు మీకూ తెలిసే ఉంటారు. ఇప్పుడంటే అంతా ఏసి రూములకు అలవాటయ్యారు. కానీ ఇది వరకు వేసవి వచ్చిందంటే అందరూ ఆరుబయటో, డాబామీదో పడుకునేవారు. నీలాకాశం చూస్తూ నిద్రపోయే అదృష్టం ఈ జెనరేషన్ జనాలకు లేదు మరి. అప్పుడు ఉక్కపోత భరించలేక ఆరుబయట పడుకునే వారు. కానీ అదే ఆరోగ్యానికి మంచిదని కొత్తగా అధ్యయనాలు జరిపి రుజువులు చూపుతున్నారు శాస్త్రవేత్తలు.

ఏ సంఘటన బాధించి డిప్రెషన్ వచ్చేసినా కాసేపలా బయట పడుకుని ఆకాశం వంక చూడమని చెబుతున్నారు మానసిక నిపుణులు. అలా ఆరుబయట గడపడం మనసుకు ఉల్లాసం, శరీరానికి ఆరోగ్యం ఇస్తుందట. ఈ అపార్టుమెంటుల్లో ఆరు బయటకెక్కడికి వెళ్లేదీ అనకండి. సరదాగా అప్పుడప్పుడు కాంపింగులకైనా వెళ్లాలని సలహా ఇస్తున్నారు ఎక్స్ పర్ట్స్.

ఆరుబయట నిద్రపోతే సర్కాడియన్ రిథమ్ సమయం రెండు గంటలు వెనక్కి వెళ్లిందని ఈ మధ్యే జరిపిన ఒక అధ్యయనం ద్వారా నిరూపితమైందట. అంటే మీరు రెండు గంటల ముందుగానే నిద్ర లేచేస్తారన్న మాట. సర్కాడియన్ రీసెట్ అనేది శరీరం అలవాటు పడిన నిద్రా చక్రాన్ని మార్చడమని అర్థం. ఈ సర్కాడియన్ రిథమ్ మీద కాంతి, ఉష్ణోగ్రత వంటి రకరకాల కారణాలు ప్రభావం చూపుతాయి.

ప్రస్తుతం మన చుట్టూ పరిసరాల్లో అంతులేనంత ఆర్టిఫిషియల్ లైట్ ఉంది. ఆరుబయట సమయం గడపడం అంటే ఈ ఆర్టిఫిషియల్ లైట్ కి దూరంగా ఉండడం అని అర్థం. ఇంట్లో బెడ్ రూమ్ లో ఒక్కరే పడుకుంటారు. లేదా ఇద్దరుంటారు. అందులో ఒకరు నిద్ర పోవడమో లేక ఎవరి ఫోన్లు వారు చూస్తుండటమో చేస్తుంటారు. ఇలా కాకుండా ఆరుబయట బృందంగా అప్పుడప్పుడు పడుకుంటే కబుర్లలో సమయం గడుస్తుంది. తెలియకుండానే కన్నుమలిగి ప్రయత్నం లేకుండానే నిద్ర పట్టేస్తుంది. ఇది మనస్సు, శరీరం రెండూ రెజువనేట్ అయ్యేందుకు ఒక మంచి అవకాశమని అద్యయనాలు చెబుతున్నాయి.

ఒత్తిడి లేని జీవితాలు ఈ రోజుల్లో అంత సులభం కాదు. రోజులో దాదాపుగా 8,10 గంటల పాటు తీవ్రమైన ఒత్తిడిలోనే సగం జనాభా బతికేస్తున్నారు. ఇది నాడీవ్యవస్థ మీద, మెదడు పనితీరు మీద తీవ్రమైన ప్రభావాన్ని చూపుతోంది. అనుక్షణం ఏదో ఒక యంత్ర శబ్ధంలోనే సమయం గడుపుతున్నాం మనం. అలాకాకుండా ప్రకృతిలోని సహజమైన శబ్ధాల నడుమ, బహిరంగ ప్రదేశాల్లో గడిపినపుడు మన శరీరంలో కార్టిసాల్ స్థాయి గణనీయంగా తగ్గడాన్ని గమనించారట. జర్నల్ ఎన్విరాన్మెంట్ అండ్ బిహేవియర్ లో చెట్లను చూస్తే ఒత్తిడి తగ్గడాన్ని గుర్తించినట్లు ఒక అధ్యయన ఫలితాలుగా ప్రచురించారు.

అర్థరాత్రి వీచే చల్లని గాలిని ఏ ఏసి గాలితోనూ పోల్చలేము. ఇలా ఆరుబయట గడిపే సమయం చాలా మంచిదని మానసిక, శారీరక ఆరోగ్యాన్ని అందిస్తుందని పరిశోధనలు పునరుద్ఘాటిస-్తున్నాయి. అందుకే వేసవిలో ఒక వారం పాటు అలా ఊరెళ్లి ఆరుబయట పడుకోవడం బెటర్. లేదంటే క్యాంపింగ్ చేసుకోవచ్చు కూడాను.